www.prajasakti.com
ప్రజాశక్తి
శుక్రవారం 7 ఫిబ్రవరి 2025

డాక్టర్ బిఆర్.అంబేద్కర్
కోనసీమ

సాగునీటి ఎద్దడి నివారణకు చర్యలు

పనులు పర్యవేక్షిస్తున్న శ్రీనివాస్

ప్రజాశక్తి - ఆలమూరు

రైతులకు సాగునీటి ఎద్దడి లేకుండా చర్యలు చేపడుతున్నట్లు చింతలూరు నీటి సంఘం అధ్యక్షులు గారపాటి శ్రీనివాస్ చౌదరి అన్నారు. జొన్నాడ వైపు వెళ్లే నెంబర్ వన్ కాలువకు గండి పడితే, రైతులు సహకారంతో ఆయన గురువారం పూడ్చివేత పనులు చేపట్టారు. ఆయన మాట్లాడుతూ రైతులకు చింతలూరు కెనాల్ పరిధిలో నీటి ఎద్దడి లేకుండా కాలువలను ఆధునికీకరించి, చెత్త పూడికలను దగ్గరుండి రైతులకు మేలు జరిగే విధంగా చర్యలు తీసుకున్నామన్నారు. సాగునీటి ఎద్దడి లేకుండా కృషి చేస్తున్న శ్రీనివాస్ చౌదరిని పలువురు రైతులు అభినందనలు తెలియజేశారు.

అట్టహాసంగా పిడిఎఫ్ అభ్యర్థి డి.వి.రాఘవులు నామినేషన్

పాల్గొన్న పిడిఎఫ్ ఎంఎల్‌సిలు లక్ష్మణరావు, ఐవి, గోపిమూర్తి ఏలూరులో ఉపాధ్యాయ, ఉద్యోగ, కార్మిక, ప్రజా సంఘాల భారీ ర్యాలీ

ఉభయగోదావరి జిల్లాల పట్టభద్రుల నియోజకవర్గ ఎన్నికలలో పిడిఎఫ్ ఎమ్మెల్సీ అభ్యర్థి
శ్రీ దిడ్ల వీర రాఘవులు
(డి.వి. రాఘవులు)
M.A.M.A., B.Ed.,
కాకినాడ నుండి ఏలూరు వరకు
ఫిబ్రవరి 6వ తేదీ
ఉ॥ గం॥ 6-30 ని॥లకు
ర్యాలీ

ఏలూరు నగరంలో పిడిఎఫ్ అభ్యర్థి డి.వి.రాఘవులు నామినేషన్ సందర్భంగా ర్యాలీ

అంబేద్కర్ కోనసీమ జిల్లా ఆలమూరులోని జొన్నాడ వద్ద అంబేద్కర్‌కు రాఘవులు నివాళి

ఏలూరులో నామినేషన్ వేస్తున్న పిడిఎఫ్ అభ్యర్థి డి.వి.రాఘవులు

సభలో మాట్లాడుతున్న ఎంఎల్‌సిలు వెంకటేశ్వరరావు, బి.గోపిమూర్తి, సిఐటియు నేత వి.ఉమామహేశ్వరరావు, ప్రజాసంఘం నేత మంతెన సీతారాం

ప్రజాశక్తి - ఏలూరు అర్బన్, సిటీ

ఉభయగోదావరి జిల్లాల గ్రాడ్యుయేట్ ఎంఎల్‌సి ఎన్నికల్లో ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక, ప్రజా సంఘాలు బలపర్చిన పిడిఎఫ్ అభ్యర్థిగా దిడ్ల వీర రాఘవులు (డి.వి.రాఘవులు) నామినేషన్ కార్యక్రమం భారీ ర్యాలీతో అట్టహాసంగా సాగింది. ఏలూరు, పశ్చిమగోదావరి, తూర్పుగోదావరి, కాకినాడ, డాక్టర్ బిఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లాలు, రంపచోడవరం రెవెన్యూ డివిజన్ నుండి వందలాది మంది ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పట్టభద్రులు, కార్మిక, ప్రజాసంఘాల నేతలు, కార్యకర్తలు పెద్దసంఖ్యలో తరలొచ్చారు. స్థానిక సిఐటియు కార్యాలయం నుండి ఫైర్ స్టేషన్ మీదుగా కలెక్టరేట్ వరకు గురువారం భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం కలెక్టరేట్‌లో రిటర్నింగ్ అధికారి కె.వెట్రిసెల్వికి అభ్యర్థి డి.వి.రాఘవులు నామినేషన్ పత్రాలు అందజేశారు. అనంతరం సిఐటియు కార్యాలయం వద్ద బహిరంగ సభ నిర్వహించారు. ఈ బహిరంగ సభకు యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి బి.సుభాషిణి అధ్యక్షత వహించి మాట్లాడుతూ 2007 నుంచి పిడిఎఫ్ అభ్యర్థులుగా గెలుపొందిన వారు నీతి, నిజాయతీకి నిదర్శనంగా నిలిచారన్నారు. ముఖ్యఅతిథి శాసనమండలిలో పిడిఎఫ్ ఫ్లోర్ లీడర్, కృష్ణా, గుంటూరు జిల్లాల గ్రాడ్యుయేట్ ఎంఎల్‌సి కెఎస్.లక్ష్మణరావు మాట్లాడుతూ ప్రజా సమస్యలపై పోరాడే శక్తి పిడిఎఫ్ అభ్యర్థులకు మాత్రమే ఉందన్నారు. స్వలాభం కోసం కాకుండా ప్రజా సంక్షేమం కోసం పాటుపడే అభ్యర్థులను గెలిపించుకోవాలని కోరారు. డి.వి.రాఘవులు 40 సంవత్సరాలుగా యుటిఎఫ్‌లో వివిధ స్థాయిల్లో పని చేసి ఉద్యోగ, ఉపాధ్యాయ ఉద్యమాలకు నాయకత్వం వహించారని గుర్తు చేశారు. ఎన్నికకు కేవలం 20 రోజుల సమయం మాత్రమే ఉందని, ఈ 20 రోజులు 24 గంటలు పని చేయాలని కోరారు. కూటమి అభ్యర్థికి రాజకీయ, కుల, ధన, బలాలు ఉన్నాయని, మన పిడిఎఫ్ అభ్యర్థికి ప్రజాబలం, కార్యకర్తల బలం, సంఘాల బలం ఉందని తెలిపారు. సోషల్ మీడియాను ఉపయోగించుకుని విస్తృతంగా ప్రచారం చేయాలన్నారు. డి.వి.రాఘవులు విజయం ఖాయమని ఆశాభావం వ్యక్తం చేశారు. మాట్లాడుతూ నేటి పాలకులు ప్రజల జీవితాలు ఫణంగా పెట్టి కార్పొరేట్ కంపెనీలకు అనుకూలమైన చట్టాలు చేస్తున్నారని విమర్శించారు. పాలకుల తప్పుడు విధానాలను ప్రశ్నించి ప్రజా సమస్యలను లేవనెత్తి పరిష్కారం కోసం కృషి చేసే రాఘవులును గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఉభయగోదావరి జిల్లాల టీచర్స్ ఎంఎల్‌సి బొర్రా గోపీమూర్తి మాట్లాడుతూ ఉద్యోగ, ఉపాధ్యాయ సమస్యలను పాలకులు పట్టించుకోవడం లేదన్నారు. శాసనసభలో ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక, ప్రజా సమస్యలపై అడిగేవారే లేరని, ఈ పరిస్థితుల్లో ప్రతిపక్ష పాత్ర పోషిస్తున్న పిడిఎఫ్ అభ్యర్థులను గెలిపించాలని కోరారు. సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షుడు వి.ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ సిఐటియు ఎటువంటి ఉద్యమం చేసినా రాజకీయాలతో సంబంధం లేకుండా పిడిఎఫ్ ఎంఎల్‌సిలు సహకరించేవారని గుర్తు చేశారు. ప్రజాసంఘాల రాష్ట్ర నేతలు మంతెన సీతారాం, బి.బలరాం మాట్లాడుతూ శాసనమండలి ఎన్నికలు అంటే అంటే ఓటర్లు పిడిఎఫ్ అభ్యర్థులకే ఓట్లు వేస్తారని, ప్రస్తుతం ఆ సీటు కోసం సంబంధం లేని వారు పోటీ చేస్తున్నారని, రాజ్యాంగం మనకు కల్పించిన హక్కుని రాజకీయ పార్టీలవారు లాక్కోవాలని చూస్తున్నారని అన్నారు. దీన్ని తిప్పికొట్టి పిడిఎఫ్ అభ్యర్థిని గెలిపించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో యుటిఎఫ్, సిఐటియు, రైతు, వ్యవసాయ కార్మిక, ప్రజా సంఘాల నాయకులు కె.ఉమామహేశ్వరరావు, పి.చంద్రశేఖర్, ఎస్.బాలాజీ, జ్యోతిబసు, శ్రీదేవి, అరుణకుమారి, రవికుమార్, ముస్తఫా ఆలీ, విజయరామరాజు, రామభద్రం, జయకర్, షరీఫ్, నరేష్, డిఎన్‌విడి.ప్రసాద్, ఎ.రవి, ఎస్ఎన్.రమేష్, జి.రవికిషోర్, బేబీరాణి, జెఎన్‌వి.గోపాలన్, అరుణ్‌కుమార్, ఐవి.సుధాకర్, కె.రాజా రామ్మోహన్‌రాయ్, ఆర్.లింగరాజు తదితరులు పాల్గొన్నారు.

శివరాత్రి ఏర్పాట్లపై జెసి సమీక్ష

Dr. B R AMBEDKAR KONASEEMA

అధికారులతో మాట్లాడుతున్న జెసి టి.నిషాంతి

ప్రజాశక్తి - అమలాపురం

స్థానిక కలెక్టరేట్ నందు జిల్లాలోని వివిధ ఆలయాల్లో ఈ నెల 26న మహాశివరాత్రి నిర్వహణ ఏర్పాట్లపై ప్రముఖ ఆలయాల అధికారులతో జెసి టి.నిషాంతి సమీక్ష సమావేశం గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహాశివరాత్రి ఉత్స వాలు నిర్వహించే దేవస్థానాల అధికారులు వారికి శాంతి భద్రతలు పరిరక్షణ, అదనపు సిబ్బంది వసతుల కల్పన వంటి సహకారం కొరకు ముందుగానే ప్రతిపాదన లు పంపితే అందుకు తగిన ఏర్పాట్లను జిల్లా యంత్రాంగం సమకూరు స్తుందన్నారు. పటిష్ఠ ఏర్పాట్ల నడుమ భక్తుల కు మహాశివుని దర్శన ఏర్పాట్లు చేపట్టాలన్నారు. స్నాన ఘట్టాల వద్ద పటిష్ఠమైన భద్రతా ఏర్పాట్లు చేయాలన్నారు. మహాశివరాత్రి ఉత్సవాలను పురస్క రించుకుని జిల్లా లోని వివిధ దేవాదాయ ధర్మాదాయ శాఖ పరిధి లోని దేవాల యాలకు జిల్లా యంత్రాంగం నుంచి కావలసిన సహకారాన్ని అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్‌ఒ బిఎల్ఎన్.రాజకుమారి, దేవాదాయ ధర్మాదాయ శాఖ ఉప కమిషనర్ డిఎల్‌వి.రమేష్, వాడపల్లి శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం ఇఒ ఎన్ఎస్.చక్రధర రావు, ద్రాక్షారామ భీమేశ్వర స్వామి దేవ స్థానం ఇఒ ఎవి.దుర్గా భవాని, అయినవిల్లి సిద్ధివినాయక స్వామి దేవస్థానం, అప్పనపల్లి బాల బాలాజీ దేవస్థానం ఇఒ ముదునూరి సత్యనారా యణ రాజు, వివిధ దేవస్థానాల ఇఒల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

కిశోర వికాసంపై అవగాహన

అవగాహన కల్పిస్తున్న సూపర్‌వైజర్

ప్రజాశక్తి - రావులపాలెం

మండలపరిధి పొడగట్లపల్లి ఓరియంటల్ ఉన్నత పాఠశాలలో గురువారం కిశోర వికాసంపై అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. కొత్తపేట ఇన్‌ఛార్జి సిడిపిఒ ఎ.గజలక్ష్మి ఆదేశాల మేరకు ఐసిడిఎస్ ఊబలంక సెక్టార్ సూపర్‌వైజర్ నాగసత్యవేణి ఆధ్వర్యంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు వంశీకష్ణ అధ్యక్షతన ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సూపర్ వైజర్ నాగసత్యవేణి మాట్లాడుతూ బాలికలకు సంపూర్ణ ఆహారం, ఆరోగ్యం, సంరక్షణకు కృషి చేయాలని పలు సూచనలు సూచించారు. 11 నుంచి 18 ఏళ్ల లోపు బాల బాలికలకు, సంపూర్ణ ఆహారం, ఆరోగ్యం, నైపుణ్య ఉపాధి, ఆత్మరక్షణ, లింగ వివక్ష, వ్యక్తిగత పరిశుభ్రత, లైంగిక వేధింపుల నుంచి రక్షణ, బాల్య వివాహాలు అరికట్టడం, మానవ అక్రమ రవాణా నిర్మూలన తదితర అంశాలపై అవగాహన కల్పించి ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు భవానీ,పద్మావతి,ఎంఎస్ కె గౌతమి,ఎఎన్ఎం మౌనిక, అంగన్‌వాడీ కార్యకర్తలు సూర్యకళ, రజనీ, ధనలక్ష్మి, ఆదిలక్ష్మి, శ్రీలక్ష్మి, పద్మావతి, రాజేశ్వరి అధికసంఖ్యలో కిశోర బాలబాలికల తదితరులు పాల్గొన్నారు.

పని దినాల పెంపుపై దృష్టి సారించాలి

ఉపాధి ఎపిడి సత్యనారాయణ

సమావేశంలో మాట్లాడుతున్న ఎపిడి సత్యనారాయణ

ప్రజాశక్తి - ఆలమూరు

లేబర్ బడ్జెట్ అచీవ్మెంట్ లో భాగంగా ప్రతి ఒక్కరూ పని దినాల పెంపుపై దృష్టి సారించాలని ఉపాధి ఎపిడి సత్యనారాయణ ఉపాధి హామీ చట్టం సిబ్బందిని ఆదేశించారు. మండల స్త్రీ శక్తి భవనంలో ఎంజిఎన్ఆర్ఇజిఎస్ సిబ్బందికి లేబర్ బడ్జెట్ అచీవ్మెంట్‌పై గురువారం ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు. ముందుగా ఇంతవరకు జరిగిన, జరగబోయే పనులపై సిబ్బంది నుంచి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధి జాబ్ కార్డ్ కలిగిన వారందరికీ తప్పకుండా ఆధార్ అనుసంధాన ప్రక్రియ పూర్తి చేయాలన్నారు. ఫీల్డ్ అసిస్టెంట్లు, ఉపాధి మేట్లు ఇచ్చిన పని దినాలు సకాలంలో పూర్తి చేయాలన్నారు. అందుకు కూలీలను అప్రమత్తం చేస్తూ పనికి వచ్చేలా వారిని జాగృతం చేయాలన్నారు. అందుకు మీ విధులలో చిత్తశుద్ధితో వ్యవహరించాలని ఆయన ఆదేశించారు. అలాగే అచీవెమెంట్ ప్రగతిపై సిబ్బంది అడిగిన అనుమానాల నివృత్తి కోసం పలు సలహాలు, సూచనలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎపిఒ జి.అరుణకుమారి, టెక్నికల్ అసిస్టెంట్ ప్రకాష్, ఫీల్డ్ అసిస్టెంట్లు, ఉపాధి మెట్లు, సిబ్బంది పాల్గొన్నారు.

సాంకేతిక పరిజ్ఞానాన్ని పెంపొందించుకోవాలి



విద్యార్థులను సత్కరించిన సర్పంచ్ శ్యామ్‌కుమార్

ప్రజాశక్తి - అమలాపురం రూరల్

ఉపాధ్యాయుల ప్రోత్సాహంతో విద్యార్థులు సాంకేతిక విద్యను పెంపొందించుకోవాలని సమనస గ్రామ సర్పంచ్ పరమట శ్యామ్ కుమార్ అన్నారు. వన్నెచింతలపూడి(సమనస) జడ్‌పి ఉన్నత పాఠశాల విద్యార్థులు పి.రోహిణి, ఎస్.శశివదన లను సమనస గ్రామ సర్పంచ్ పరమట శ్యామ్ కుమార్ గురువారం ఘనంగా సన్మానించారు. ఇటీవల విద్యార్థులు తయారుచేసిన మల్టీపర్పస్ సైక్లింగ్ మిల్లర్ ప్రాజెక్టు జాతీయస్థాయిలో ద్వితీయ స్థానం సాధించిన విషయం తెలిసిందే.ఈ సందర్భంగా శ్యామ్ కుమార్ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ ఇటువంటి ప్రాజెక్టులు ఎన్నో తయారుచేసి ఉన్నత స్థాయికి వెళ్లాలని, తల్లిదండ్రులకు, పాఠశాలకు, గ్రామానికి మంచి పేరు తీసుకురావాలన్నారు. చదువు విషయంలో విద్యార్థులకు ఎటువంటి సహాయ సహకారం కావాలన్నా అందిస్తానన్నారు. అదేవిధంగా గైడ్ చేసిన హెచ్ఎం నాగ సత్య నారాయణ, ప్రాజెక్ట్ టీచర్ ప్రకాష్‌లను అభినందిం చారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ మామిళ్ళపల్లి దొరబాబు, విద్యా కమిటీ ఛైర్మన్ ఎలిపే ముత్యాల బాబు, విద్యా కమిటీ సభ్యులు పరమట భీమ మహేష్, రాజేశ్వరి, బడుగు సత్యనారాయణ, గణేష్, సత్య జ్యోతి,ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

పట్టభద్రుల ఎంఎల్‌సి స్థానానికి రెండు నామినేషన్లు

ఐదుకు చేరిన నామినేషన్ల సంఖ్య - శని, ఆదివారాలు సెలవు దినాలు - మరో రెండు రోజులు మాత్రమే మిగిలిన గడువు

ప్రజాశక్తి - ఏలూరు

తూర్పు, పశ్చిమగోదావరి జిల్లాల పట్టభద్రుల నియోజకవర్గ ఎంఎల్‌సి ఎన్నికలకు సంబంధించి గురువారం రెండు నామినేషన్లు దాఖలయ్యాయి. ఏలూరు కలెక్టరేట్లో తూర్పు, పశ్చిమగోదావరి జిల్లాల పట్టభద్రుల ఎంఎల్‌సి ఎన్నికల రిటర్నింగ్ అధికారి, ఏలూరు జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వికి డాక్టర్ బిఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లాకు చెందిన పిడిఎఫ్ అభ్యర్థి దిడ్ల వీరరాఘవులు, కాకినాడకు చెందిన ఇండిపెండెంట్ అభ్యర్థి కాట్రు నాగబాబులు ఒకొక్కరు ఒక్కో సెట్ నామినేషన్ పత్రాలను సమర్పించారు. పిడిఎఫ్ అభ్యర్థి నామినేషన్ కార్యక్రమంలో ఉభయగోదావరి జిల్లాల గ్రాడ్యుయేట్ ఎంఎల్‌సి ఇళ్ల వెంకటేశ్వరరావు పాల్గొన్నారు. అభ్యర్థులతో రిటర్నింగ్ అధికారి ప్రమాణం చేయించారు. దీంతో నామినేషన్ల స్వీకరణ ప్రారంభమైన ఈ నెల మూడో తేదీ నుంచి ఇప్పటి వరకు మొత్తం ఐదు నామినేషన్లు దాఖలయ్యాయి. కార్యక్రమంలో సహాయ రిటర్నింగ్ అధికారి, డిఆర్‌ఒ వి.విశ్వేశ్వరరావు, ఎన్నికల విభాగం తహశీల్దార్ చల్లన్నదొర తదితరులు పాల్గొన్నారు.

శని, ఆదివారాల్లో నామినేషన్ల స్వీకరణ ఉండదు

ఈ నెల మూడో తేదీ నుంచి పదో తేదీ వరకూ నామినేషన్లు స్వీకరించనున్నట్లు ఎన్నికల కమిషన్ షెడ్యూల్‌లో పేర్కొంది. రెండో శనివారం, ఆదివారం సెలవు దినాలు రావడంతో ఈ రెండు రోజులు నామినేషన్ల స్వీకరణ ఉండదని పేర్కొంది. దీంతో ఏడో తేదీ శుక్రవారం, ఆఖరి రోజు పదోతేదీ సోమవారం రెండు రోజులు మాత్రమే నామినేషన్లకు గడువు మిగిలి ఉంది. టిడిపి అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖర్ పదో తేదీన నామినేషన్ వేయనున్నట్లు ఆ పార్టీ నాయకులు చెబుతున్నారు.

నామినేషన్‌కు బయల్దేరిన ఎంఎల్‌సి అభ్యర్థి రాఘవులు

ప్రజాశక్తి - ఆలమూరు, ముమ్మిడివరం

తూర్పు పశ్చిమ గోదావరి జిల్లాల పిడిఎఫ్, యుటిఎఫ్ సంఘాలు బలపరిచిన ఎంఎల్‌సి అభ్యర్థి దిడ్ల వీర రాఘవులు నామినేషన్ వేసేందుకు బయలు దేరారు. మండలంలోని జొన్నాడ సెంటర్ వద్ద డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, కాటన్ దొర విగ్రహాలకు గురువారం ఉదయం పూలమాలలు వేసి, నివాళులర్పించారు. అలాగే స్థానిక యుటిఎఫ్ నేతలతో కలిసి ర్యాలీగా ఏలూరు నామినేషన్ వేసేందుకు వెళ్లారు. ఈ సందర్భంగా రాఘవులు మాట్లాడుతూ పట్టభద్రుల విషయంలో ఎంఎల్‌సి అభ్యర్థిగా నన్ను బలపరిచి నాపై ఉంచిన నమ్మకానికి వమ్ము చేయకుండా బాధ్యత పరంగా ఉంటానని తెలిపారు. మండల స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు యుటిఎఫ్‌లో వివిధ బాధ్యతలు చేపట్టి ముందుకు సాగినట్లు తెలిపారు. పిడిఎఫ్ అభ్యర్థిగా నన్ను బలపరిచినందుకు పిడిఎఫ్, యుటిఎఫ్ ఉద్యమ ప్రజా సంఘాలకు ఆయన ప్రత్యేక కతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ మండల అధ్యక్షుడు అద్దరి శ్రీనివాసరావు, యుటిఎఫ్ సీనియర్ నేతలు వైవివి.రమణ, పివివిజిఎస్ఎన్.మూర్తి, తదితరులు పాల్గొన్నారు.

పిడిఎఫ్ ఎంఎల్‌సి అభ్యర్థి దిడ్ల వీర రాఘవులు నామినేషన్ కార్యక్రమంలో పాల్గొనేందుకు ముమ్మిడివరం మండల నుంచి సిఐటియు జిల్లా కార్యదర్శి జి.దుర్గా ప్రసాద్ ఆధ్వర్యంలో స్థానిక బళ్ళగేటు సెంటర్ నుంచి ఏలూరుకు పలువురు ప్రజా సంఘాల నాయకులు పెద్ద ఎత్తున తరలి వెళ్లారు. ఔతరలి వెళ్లారు. తరలి వెళ్లిన వారిలో దొమ్మేటి వీర రాఘవులు, వెంకట్రావ్, రాంబాబు, సత్యం తదితరులు పాల్గొన్నారు.

నేటి నుంచి కొండాలమ్మ జాతర

ప్రజాశక్తి - మామిడికుదురు

మండలంలోని పాశర్లపూడిలో 216వ జాతీయ రహదారిలో ఉన్న గ్రామ దేవత శ్రీ కొండాలమ్మ అమ్మవారి జాతర మహోత్సవాలు ఈనెల 7వ తేదీ నుంచి 13వ తేదీ వరకు ఘనంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేసినట్లు నిర్వాహక కమిటీ గురువారం ఒక ప్రకటనలో తెలిపింది. శుక్రవారం రాత్రి గరగనృత్యాలు, బాణసంచా కాల్పులతో జాతర జరుగుతుందన్నారు. వారం రోజులపాటు నిర్వహించే మహోత్సవాలు సందర్భంగా ఆలయం వద్ద పలు ఆధ్యాత్మిక, సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేశామని కమిటీ తెలిపింది

కార్టూ'నిజం'



బాదుడే బాదుడు
బాదుడే బాదుడు
-జగన్
కలిసొచ్చిందని...
ఎన్నికల్లో వాడిన మన స్లోగన్నే...
గెలుపుకోసం వచ్చే ఎన్నికల వరకు
వాళ్లూవాడ్తార్ట సార్....!

సర్ సివి.రామన్ స్కూల్‌కు క్షేత్రాలయ పురస్కార్

విద్యార్థులను అభినందిస్తున్న స్కూల్ డైరెక్టర్ వేణు

ప్రజాశక్తి - అమలాపురం

ప్రతిష్టాత్మక ఒలిం పియాడ్ పరీక్షల నిర్వహణ సంస్థ సుచిరిండియా ఫౌండేషన్ వారు సర్ సివి. రామన్ పాఠశాలను ద బెస్ట్ స్కూల్-2024 అవార్డు (క్షేత్రాలయ పురస్కార్) గ్రహీతగా ప్రకటించారు. ఈ నెల 16న ఆదివారం లలిత కళా తోరణం ఆడిటోరియం హైదరాబాదులో జరిగే అవార్డు ప్రదానోత్సవ కార్యక్రమంలో ద బెస్ట్ స్కూల్ అవార్డు పాఠశాల డైరెక్టర్ రవణం వేణుగోపాలరావు సుచిరిండియా ఫౌండేషన్ నిర్వాహకుల నుంచి అందుకోనున్నారు. సుచిరిండియా ఫౌండేషన్ వారు నిర్వహించిన ఒలింపియాడ్ పరీక్షల్లో సర్ సివి.రామన్ పాఠశాల విద్యార్థులు ఎ.దానిష్ స్టేట్ 1వ ర్యాంక్, జి మణికంఠ స్టేట్ 4వ ర్యాంక్, జి.సంజన స్టేట్ 4వ ర్యాంక్ సాధించారు. సర్ సివి.రామన్ పాఠశాలకు వరుసగా మూడోసారి ద బెస్ట్ స్కూల్ అవార్డు రావడం ఆనందంగా ఉందని డైరెక్టర్ వేణుగోపాలరావు తెలియజేశారు. ఈ సందర్భంగా ఇంతటి విజయానికి కారకులైన విద్యార్థులను, ఉపాధ్యాయులను ప్రోత్సహించిన తల్లిదండ్రులను డైరెక్టర్ వేణుగోపాలరావు, ప్రిన్సిపల్ ఎన్.శ్రీనివాసరావు అభినందించారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ వేణుగోపాలరావు, ప్రిన్సిపల్ ఎన్.శ్రీనివాసరావు, వైస్ ప్రిన్సిపల్ కె.పెద్దిరాజు, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

టెన్త్ పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించాలి

నగరం హైస్కూల్లో టెన్త్ విద్యార్థులకు స్టడీ మెటీరియల్ అందిస్తున్న రాజోలు రోటరీ క్లబ్

ప్రజాశక్తి - మామిడికుదురు

పదో తరగతి విద్యార్థులు స్టడీ మెటీరియల్ అధ్యయనం చేసి పబ్లిక్ పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించాలని రోటరీ క్లబ్ కార్యదర్శి కోదాటి సోమరాజు కోరారు. నగరం హైస్కూల్ నందు పదవ తరగతి విద్యార్థులు 32 మందికి రాజోలు రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో గురువారం స్టడీ మెటీరియల్ ఆయన అందచేశారు. స్టడీ మెటీరియల్ అందించిన క్లబ్ మాజీ అధ్యక్షుడు కిష్వర్ మొహిద్దిన్ మాట్లాడుతూ విద్యార్థులకు రోటరీ క్లబ్ సహాయ సహకారాలు ఎల్లప్పుడు కొనసాగు తాయని అన్నారు. రోటరీ క్లబ్ ఎగ్జిక్యూటివ్ సెక్రటరీ కవీంద్ర మాట్లాడుతూ విద్యార్థులకు టైం మేనేజ్మెంట్ గురించి పలు సూచనలు చేశారు . ఈ కార్యక్రమంలో హైస్కూల్ ప్రధానోపా ధ్యాయులు విజయకుమారి, ఇతర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కిక్ బాక్సింగ్‌లో తోటపేట విద్యార్థి ప్రతిభ

32 కేజీల విభాగంలో వెండి పతనం సాధించిన కార్తీక్

ప్రజాశక్తి - రామచంద్రపురం

ఢిల్లీలో జరిగిన అంతర్జాతీయ కిక్ బాక్సింగ్ పోటీలలో రామచంద్రపురం మండలంలోని తోటపేట గ్రామానికి చెందిన ఆరో తరగతి విద్యార్థి అల్లం శ్రీ ప్రియదర్శన్ కార్తీక్ ప్రతిభ కనబరిచి ద్వితీయ స్థానం సాధించాడని తల్లిదం డ్రులు ఉపాధ్యాయులు గురు వారం తెలిపారు. తోటపేటలో గల స్కైలాబ్ స్కూల్లో ఆరో తరగతి చదువుతున్న విద్యార్థికార్తీక్ రాష్ట్ర పోటీల్లో విజేతగా నిలిచి ఢిల్లీలో జరిగిన ఇంటర్నేషనల్ కిక్ బాక్సింగ్ పోటీల్లో పాల్గొన్నాడు. అక్కడ ద్వితీయ స్థానం సాధించి ప్రైజ్‌తో పాటు, అవార్డును అందుకున్నాడని విద్యార్థి తండ్రి తండ్రి రాజేష్, తల్లి దుర్గ తెలిపారు. ఈ మేరకు వారు వివరాలను తెలియజేశారు. ఓపెన్ ఇంటర్నేషనల్ కిక్ బాక్సింగ్ ఛాంపియన్షిప్ న్యూఢిల్లీ అండర్ 32 కేజీల క్యాటగిరి లో తలపడిన కార్తీక్ మంచి ప్రదర్శనతో ద్వితీయ స్థానంలో నిలవడంతో సిల్వర్ మెడల్ సాధించాడన్నారు. విషయం తెలుసుకున్న తోటపేటలోని స్కైలాబ్ గ్లోబల్ స్కూల్ స్కూల్ యాజమాన్యం, ఉపాధ్యా యులు, విద్యార్థులు కార్తీక్ ను అభినందించారు.

నేరాలు ఘోరాలు

వ్యక్తి అదృశ్యంపై కేసు

ప్రజాశక్తి - పెరవలి

వ్యక్తి అదృశ్యమైన సంఘటనపై కేసు నమోదు చేసినట్టు ఎస్ఐ ఎం.వెంకటేశ్వరరావు తెలిపారు. అంబేద్కర్ కోనసీమ జిల్లా మామిడికుదురు గ్రామానికి చెందిన బల్ల బాలయోగి సుబ్బారావు ఈ నెల 2వ తేదీన పెరవలి మండలం కానూరులో సోదరి ఇంటికి వచ్చాడు. తిరిగిన వేడంగిపాలెం గ్రామానికి వెళ్తానని ఇంటి నుంచి బయలుదేరి వెళ్లాడు. అయితే ఆ గ్రామానికి రాకపోవడంతో కుటుంబికులు పలు చోట్ల వెతికారు. ఆయన ఆచూకీ తెలియకపోవడంతో బంధువుల ఫిర్యాదుతో కేసు నమోదు చేసినట్టు ఎస్ఐ తెలిపారు. ఆయన ఆచూకీ తెలిసిన వారు 9440796642 నెంబరుకు ఫోన్ చేయాలని సూచించారు.

వాహనదారులకు జరిమానా

ప్రజాశక్తి - కాకినాడ

నగరంలో నిబంధనలను అతిక్రమించిన ద్విచక్రవాహనదారులకు పోలీసులు జరిమానాలు విధించారు. గురువారం నగరంలోని వివిధ కూడళ్లలో ట్రాఫిక్ సిఐలు ఎన్.రమేష్, డి.రామారావు తమ సిబ్బందితో తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా రోడ్డు భద్రత మాసోత్సావాల్లో చేపట్టిన తనిఖీల్లో 15 మోడిఫైడ్ సైలెన్సర్ వాహనాలు, సెల్‌ఫోన్ డ్రైవ్ చేయటం, అతి వేగంగా వాహనం నడపటం, త్రిబుల్ రైడింగ్ చేస్తూ ప్రయాణిస్తున్న మొత్తం 40 మోటార్ సైకిల్ వాహనదారులను ట్రాఫిక్ స్టేషన్‌లకు తరలించి కౌన్సిలింగ్ ఇచ్చారు. జరిమానాలు విధించారు. నిబంధనలకు విరుద్ధంగా వాహనాలను డ్రైవ్ చేస్తే కేసులు తప్పవని వారు హెచ్చరించారు.

సెల్ ఫోన్ దొంగ అరెస్టు

ప్రజాశక్తి - సామర్లకోట

స్థానిక ఆర్‌టిసి కాంప్లెక్స్ వద్ద బస్సు ఎక్కుతున్న ప్రయాణికుడి నుంచి సెల్‌ఫోన్‌ను దొంగిలించి పరారౌతున్న వ్యక్తిని ట్రాఫిక్ ఎస్ఐ అడపా గరగరావు అరెస్టు చేశారు. గురువారం ఆర్‌టిసి కాంప్లెక్స్‌లో సెల్ఫోన్ చోరీ చేసి మరో చోరీకి దొంగ ఎదురు చూస్తున్న సమయంలో సెల్‌ఫోన్ పోయిందని ఇద్దరు మహిళలు ట్రాఫిక్ ఎస్ఐ గరగారావుకు ఫిర్యాదు చేశారు. దీంతో ఆయన పోలీస్ అవుట్ పోస్టులో ఉన్న సిసి కెమెరాలు పరిశీలించగా ఒక వ్యక్తి అనుమానాస్పదంగా కనిపించడంతో హుటా హుటీన వెళ్లి ఆ వ్యక్తిని అదుపులో తీసుకున్నారు. సెల్‌ఫోన్ పోయిందని అనుకున్న ఆ మహిళలకు అప్పటికప్పుడే సెల్‌ఫోన్ లభించడంతో సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ సిసి కెమెరాల ఏర్పాటు చేసుకోవడం ద్వారా నేరాలకు పాల్పడిన వారిని గుర్తించేందుకు దోహదం చేస్తాయని అన్నారు.

బెల్లపు ఊట ధ్వంసం

ప్రజాశక్తి - పెద్దాపురం

పెద్దాపురం ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో గురువారం నిర్వహించిన దాడుల్లో సారా తయారీకి సిద్ధంగా ఉంచిన 400 లీటర్ల బెల్లపు ఊటను ధ్వంసం చేసినట్లు ఎక్సైజ్ సిఐ అర్జున్‌రావు తెలిపారు. ఈ దాడుల్లో భాగంగా 36 లీటర్ల సారాను స్కూటీపై తరలిస్తుండగా స్కూటీని, సారాను స్వాధీనం చేసుకుని వ్యక్తిని అరెస్టు చేసి కోర్టులో హాజరు పరిచినట్లు తెలిపారు. ఈ దాడుల్లో ఎక్సైజ్ ఎస్ఐ చిట్టిబాబు, సిబ్బంది పాల్గొన్నారు.

తాటి చెట్టుపై కల్లుగీత కార్మికుడు మృతి

ప్రజాశక్తి - కరప

కరప గ్రామంలోని కల్లుగీత కార్మికుడు తాటిచెట్టుపై గుండెపోటుతో మృతి చెందిన సంఘటన చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం..గురువారం సాయంత్రం రామ కంచి నగర్ కాలనీ వద్ద కల్లుగీత కార్మికుడు పెంకె శ్రీనివాస్(43) తాటి చెట్టు పైకెక్కి కల్లు గీస్తుండగా గుండెపోటుకు గురయ్యాడు. ఈ సంఘటన గమనించిన స్థానికులు చెట్టుపైకెక్కి కిందకు దింపారు. కానీ అప్పటికే శ్రీనివాస్ మృతి చెందినట్లు తెలిపారు. మతుడికి భార్య, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. ప్రభుత్వ పరంగా కల్లుగీత కార్మికుడిని ఆదుకోవాలని పలువురు కోరారు.

అసాంఘిక కార్యకలాపాలపై కేసు నమోదు

ప్రజాశక్తి - అల్లవరం

కొమరగిరిపట్నం గ్రామంలోని ఓ హేచరీలో ఆదివారం రాత్రి జరిగిన పార్టీలో అసాంఘిక కార్యకలపాలు జరగడంపై పోలీసులు కేసు నమోదుచేశారు. వైరల్ అయిన వీడియో ఆధారంగా ఈ వ్యవహారంపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు అల్లవరం ఎస్ఐ జి.హరీష్‌కుమార్ గురువారం తెలిపారు. జూదాలు, కోడి పందేలు నిర్వహించిన నిర్వాహకులతోపాటు, హేచరీ యజమానిపై కేసులు నమోదు చేశారు. కొమరగిరిపట్నంలోని ఓహేచరీలో జూదాలు, కోడిపందేలు జరుగుతున్న వీడియో సోషల్ మీడియా వేదికగా చక్కర్లు కొట్టింది.. అదేవిధంగా మీడియాలోనూ పలు కథనాలు రావడంతో పోలీసులు వెంటనే చర్యలు చేపట్టారు. వీడియో ఆధారంగా అసాంఘిక కార్యకలాపాలు పాల్పడిన వారిని గుర్తించి అరెస్టు చేస్తామని ఎస్ఐ తెలిపారు.

గీత కార్మికుల మద్యం షాపులకు టెండర్ల గడువు పొడిగింపు

ప్రజాశక్తి - ఆలమూరు

ఎక్సైజ్ సిఐ నాగేశ్వరరావు

గీత కార్మి కుల కోసం ప్రభుత్వం కేటాయించిన ప్రత్యేక మద్యం షాపుల టెండర్ల ప్రక్రియ గడువు ఈనెల 8న సాయంత్రం 5 గంటల వరకు పొడి గిస్తూ ఎక్సైజ్ శాఖ నుంచి ఉత్తర్వులు వెలువడ్డాయి. ఈ మేరకు స్థానిక ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ కార్యాలయంలో ఎక్సైజ్ సిఐ ఐడి.నాగేశ్వరరావు గురువారం విలేకరులకు వివరాలు తెలిపారు. ముందుగా ఈనెల 5 వరకు టెండర్లకు గడువు ఇచ్చారన్నారు. మరల దానిని పొడిగిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసినట్లు ఆయన తెలిపారు. లబ్ధిదారులు ఎవరైనా తమ వివరాలతో కార్యాల యంలో సంప్రదించుకొని, టెండర్ల ప్రక్రియ పూర్తి చేసుకోవాలని ఆయన కోరారు. అలాగే ఈనెల 9న అందిన టెండర్లన్నిటిని పరిశీలించి, అర్హులను గుర్తించి జాబితా తయారు చేసి, 10న ఉదయం 9 గంటలకు వారందరికీ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో డ్రా తీసి, విజేతలను ప్రకటిస్తారన్నారు. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ ఎస్ఐ రాంబాబు, సిబ్బంది ఉన్నారు.

అంతర పంటల సాగుతో ఆదాయం

ప్రజాశక్తి - అంబాజీపేట

కొబ్బరి ఉద్యాన తోటల్లో సైతం రైతులు ఏదో ఒకే పంటపై ఆధారపడకుండా అంతర పంటల సాగు చేస్తేనే రైతులకు వ్యవసాయం గిట్టుబాటు అవుతుందని కలెక్టర్ ఆర్.మహేష్‌కుమార్ అన్నారు. గురువారం అంబాజీపేట మండలం గంగలకుర్రు అగ్రహారంలో రైతు దొంగ నాగేశ్వరరావుకు చెందిన కొబ్బరి తోటలలో కోకో, అరటి, అంతర పంటల సాగు కోకో సోలార్ డ్రయింగ్ యూనిట్ పరిశ్రమను ఆయన పరిశీలించి రైతుల ద్వారా ప్రోసెసింగ్ విధివిధానాల గురించి ఆరా తీశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటీవల కాలంలో కొబ్బరి రైతులకు అంతర పంటల సేద్యం కల్పతరువుగా మారిందన్నారు. కోస్తా జిల్లా ల్లో వాతావరణం కొబ్బరి సాగుకు అనుకూలమన్నారు. అందువల్లనే కొబ్బరి తోటల విస్తీర్ణం కోనసీమ ప్రాంతంలో ఎక్కువగా ఉందన్నారు. కొబ్బరి తోటల్లో ఉండే పాక్షిక నీడ వల్ల చల్లని వాతావరణం ఏర్పడు తుందన్నారు. ఈ వాతావరణం కోకో, సుగంధ ద్రవ్య పంటలకు ఎంతో అనువైందన్నారు. ముదురు కొబ్బరి తోటల్లో అనేక సుగంధ ద్రవ్య పంటలను అంతర పంటలుగా సాగు చేస్తూ, నేరుగా మార్కెటింగ్ చేసుకుంటూ లాభాలను ఆర్జించాలన్నారు. కొబ్బరిలో అంతర పంటలు సాగు చేస్తూ. వీటి ద్వారా ప్రధాన పంటకు తగ్గకుండా అదనపు ఆదాయం పొందవచ్చని శాస్త్రవేత్తలు నిరూపించారన్నారు. అదనపు ఆదాయాన్ని పొందేందుకు అంతర్ పంటల సాగు దోహదపడు తుందన్నారు. ఆ దిశగా రైతులు అంతర పంటల సాగుపై ప్రత్యేక దృష్టి పెట్టి ఆదాయాన్ని పొందాలన్నారు. ప్రకృతి సేద్యం తో పాటు శాస్త్రీయ విధానాలను ఆధునిక సేద్యపు పద్ధతితో పాటు సకాలంలో ఎరువులు నీటి,యజమాన్యం ఆచరించాలన్నారు. ప్రకృతి వ్యవసాయ పద్ధతిలో కొబ్బరి తోటలో కోకో, వక్క, మిరియాలు, పసుపు, అల్లం పండిస్తూ సంతృప్తికరమైన ఫలసాయాన్ని ఆర్జించాల న్నారు. కోకో సాగు వలన ఎకరాకు ఎంత ఆదాయం లభి స్తుంది ఎకరాకు పెట్టుబడి ఖర్చు ఎంత అనే వివరాలను రైతులను అడిగి కలెక్టర్ తెలుసుకున్నారు. అదేవిధంగా డ్రయర్ యూనిట్ స్థాపనకు పెట్టుబడి వ్యయాన్ని ఆయన అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉద్యాన అధికారి బివి.రమణ, తహసిల్దార్ జె.వెంకటేశ్వరి, ఉద్యాన అధికారి శైలజ, రైతులు దొంగ నాగేశ్వరరావు, ముత్యాల జమ్మీలు, యు.భాస్కరరావు, గిరిధర్, నిట్టాల సాయిరాం, మట్టపర్తి మీరా సాహెబ్ శెట్టి తది తరులు పాల్గొన్నారు.

అంతర పంటలు గురించి తెలుసుకుంటున్న కలెక్టర్ మహేష్ కుమార్

బాధితులకు దుస్తులు, నిత్యావసరాలు అందజేత

అగ్ని ప్రమాద బాధితులకు సాయం

ప్రజాశక్తి - అమలాపురం

అగ్ని ప్రమాద బాధిత కుటుంబలకు గురువారం దుస్తులు, నిత్యావసరాలు అందజేశారు. ఇటీవల అల్లవరం మండలం దేవగుప్తం గ్రామంలో వికలాంగుడు బుంగ చిట్టి బాబు ఇల్లు అగ్ని ప్రమాదంలో కాలిపోయింది. నిరాశ్రయులైన కుటుంబానికి అమలాపురం రూరల్ మండలం చిందాడగరువు ఎంపిటిసి పవన్ కళ్యాణ్ సేవ ట్రస్ట్ అధ్యక్షులు మోటూరి కనకదుర్గ వెంకటేశ్వరరావు దంపతుల ఆర్థిక సాయంతో నెలకు సరిపడా నిత్యావసర సరుకులు, నూతన వస్త్రాలు సమకూర్చారు. వీటిని మోటూరి దంపతులు, ఎంట్రుకోన సర్పంచ్ తిక్కిరెడ్డి శ్రీనివాసరావు చేతుల మీదుగా అంద జేశారు. అలాగే అమలాపురం మండలం బట్లపాలెం గ్రామంలో ఒక వికలాంగుని ఇల్లు, ఈదరపల్లి బొంతు వారి పేటలో ఐదు కుటుంబాలు అగ్ని ప్రమాదానికి గురై ఇళ్లను కోల్పోయారు. బాధిత కుటుంబాలకు మోటూరి కనకదుర్గ వెంకటేశ్వరరావు దంపతుల ఆర్థిక సాయం తో నెలకు సరిపడే నిత్యావసరాలు, బియ్యం బస్తా దుప్పట్లు, దుస్తులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంట్రుకోన సర్పంచ్ తిక్కిరెడ్డి శ్రీనివాసరావు, గుమ్మళ్ల నాయుడు, కొప్పుల నాగ మానస, చింతపల్లి చిన్న, పోలమూరు బాబురావు, సత్యనారాయణ వంగ నాయుడు. వర్రే సూరిబాబు,సాయిబాబు, రాంబాబు, అర్జున్ ,చిన్న బాబు పాల్గొన్నారు.

వైసిపి యువజన విభాగం జిల్లా అధ్యక్షునిగా సూర్య ప్రకాష్

ప్రజాశక్తి - రామచంద్రపురం

పిల్లి సూర్య ప్రకాష్

నియోజకవర్గ వైసిపి ఇన్‌ఛార్జిగా కొనసాగుతున్న పిల్లి సూర్యప్రకాష్ ను పార్టీ అధిష్టానం డాక్టర్ బిఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా యువజన విభాగం అధ్యక్షునిగా నియమిస్తూ గురువారం ఉత్తర్వులు ఇచ్చింది. రాజ్యసభ సభ్యులు, సీనియర్ వైసిపి నాయకులు పిల్లి సుభాష్ చంద్రబోస్ తనయుడైన సూర్య ప్రకాష్ గత ఏడాది జరిగిన ఎన్నికల్లో వైసిపి తరపున ఎంఎల్ఎ అభ్యర్థిగా పోటీ చేశారు. అప్పటినుండి పార్టీ కార్యక్రమాలలో చురుగ్గా పాల్గొంటూ కొనసాగుతూ ఉండడంతో అధిష్టానం ఆయనను అంబేద్కర్‌కోనసీమ జిల్లా యువజన విభాగం అధ్యక్షులుగా నియమించింది. ఆయనకు పదవి రావడం పట్ల మండల పరిషత్ అధ్యక్షులు అంబటి భవాని, మున్సిపల్ ఛైర్మన్ గాదంశెట్టి శ్రీదేవి శ్రీధర్, కె.గంగవరం ఎంపిపి పంపన నాగమణి సుబ్బారావు, జడ్‌పిటిసి సభ్యుడు మెర్నీడి వెంకటేశ్వరరావు, పలు గ్రామాల సర్పంచులు, ఎంపిటిసి సభ్యులు, వైసిపి నాయకులు, అభిమానులు కార్యకర్తలు హర్షం వ్యక్తం చేశారు.

వైసిపి సోషల్ మీడియా జిల్లా అధ్యక్షునిగా సత్యమోహన్

ప్రజాశక్తి - అంబాజీపేట

సత్యమోహన్

జిల్లా వైసిపి సోషల్ మీడియా అధ్యక్షులుగా అంబాజీపేట సొసైటీ మాజీ అధ్యక్షులు దొమ్మేటి సత్యమోహన్‌ను నియమిస్తూ పార్టీ కేంద్ర కార్యాలయం గురువారం ప్రకటించింది. ఈ సందర్భంగా సత్యమోహన్ మాట్లాడుతూ ఈ బాధ్యతలు అప్పగించిన మాజీ సిఎం వైఎస్. జగన్‌కు కృతజ్ఞతలు తెలియజేశారు. పార్టీ బలోపేతానికి తన వంతు కషి చేస్తానని ఈ సందర్భంగా సత్యమోహన్ తెలిపారు. తన నియామకానికి సహకరించిన మాజీ మంత్రి, వైసిపి జిల్లా అధ్యక్షులు పినిపే విశ్వరూప్, పీనిపే విశ్వరూప్, నియోజకవర్గ ఇన్‌చార్జ్ గన్నవరపు శ్రీనివాస్, జెడ్‌పి ఛైర్మన్ విప్పర్తి వేణుగోపాలరావు, తోట త్రిమూర్తులు, పిల్లి సూర్యప్రకాష్, పొన్నాడ సతీష్, చిర్ల జగ్గిరెడ్డి, గొల్లపల్లి సూర్యారావు, చెల్లుబోయిన శ్రీను తదితరులకు కృతజ్ఞతలు తెలిపారు.

రమాబాయి విగ్రహావిష్కరణ సభ జయప్రదానికి పిలుపు

ప్రజాశక్తి - ముమ్మిడివరం

త్యాగానికి ప్రతి రూపమైన మాతా రమాబాయి విగ్రహావిష్కరణ సభ జయప్రదం చేయాలని ప్రజా సంఘాలు గురువారం పిలుపునిచ్చాయి. ప్రజాసంఘాల నాయ కులు మాట్లాడుతూ నగర పంచాయతీ పరిధిలోని స్థానిక అంబేద్కర్ కన్వెన్షన్ హాల్లో శుక్రవారం మాతా రమాబాయ్ జయంతిని నిర్వహిస్తారన్నారు. ఈ సందర్భంగా బుద్ధ పార్కు ఆవరణలో ఏర్పాటు చేసిన ఆమె విగ్రహం ఆవిష్కరించి, అనంతరం జరిగే సభకు అంబేద్కరీయులు, ప్రజాసంఘాలు, మహిళలు హాజరు కావాలని కోరారు. ఈ సందర్భంగా విగ్రహవిష్కరణ పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమం లో వడ్డీ నాగేశ్వర రావుతో పాటు పలువురు పాల్గొన్నారు

ఉత్తమ సేవలకు అవార్డుల ప్రదానం

ప్రజాశక్తి - రామచంద్రపురం

డిఎంహెచ్‌ఒ చేతుల మీదుగా అవార్డులు అందుకున్న వైద్య సిబ్బంది

జిల్లా వైద్య ఆరోగ్య కార్యాలయంలో గురువారం జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి చేతుల మీదుగా వైద్య ఆరోగ్య శాఖలో ఉత్తమ సేవలు అందించినందుకు అవార్డులు అందజేశారు. రామచంద్రపురం సబ్ డివిజన్ అధికారి ద్రాక్షారామ పిహెచ్‌సి మెడికల్ ఆఫీసర్ ఎన్.ప్రశాంతికి, వెల్ల సూపర్‌వైజర్ జి.కమల్ శేషుకు, ద్రాక్షారామ ఎఎన్ఎం సుబ్బలక్ష్మికి, ఆశా వర్కర్ సుజాతకి, పేకేరు పిహెచ్‌సి సూపర్‌వైజర్ మంగాదేవికి, మాచవరం స్టాఫ్‌నర్స్ కమల కుమారికి, అంగర పిహెచ్‌సి సిహెచ్‌ఒ దేవికి, పామర్రు పిహెచ్‌సి ఎస్ఎడబ్ల్యూ రేష్మకు ప్రశంసాపత్రాలను డిఎంహెచ్‌ఒ డాక్టర్ దుర్గారావు దొర అందజేశారు. వీరికి శాఖ అధికారులు అభినందనలు తెలియజేశారు .

త్వరితగతిన రీ సర్వే పూర్తికి చర్యలు

ప్రజాశక్తి - కాజులూరు

పైలెట్ ప్రాజెక్టుగా కోలంక గ్రామంలో చేపట్టిన రీ సర్వేను త్వరితగతిన పూర్తి చేయాలని తహశీల్దార్ జి.రవీంద్రనాథ్ ఠాగూర్ సూచించారు. గురువారం మండలం లోని కోలంక, పెదలంక, నామవానిపాలెం గ్రామాల్లో జరుగుతున్న రీ సర్వేను పరిశీలిం చారు. ఆయన మాట్లాడుతూ కోలంక రెవెన్యూ పరిధిలో 3067 ఎకరాల సాగుభూమి ఉందని, రీ సర్వే చేయడానికి 11 బృందాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రతిరోజు 20 ఎకరాల సర్వే పూర్తయ్యేలా సిబ్బంది కృషి చేయాలని అన్నారు. ఏదైనా సమస్య ఎదురైతే గ్రామ పెద్దలతో మాట్లాడి సమస్య పరిష్కరానికి కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ వేగేశ్వరరావు, రీసర్వే డిటి చందన, విఆర్ఒలు, గ్రామ సర్వేయర్లు, రైతులు పాల్గొన్నారు.

ఆపదలో అండగా నిలిచిన ఎండి.పేట గ్రామస్తులు

ప్రజాశక్తి - పి.గన్నవరం

ఫిట్స్ రావడంతో అదుపుతప్పి బైక్‌పై వెళుతున్న లంకల గన్నవరం ఉపసర్పంచ్ పంటబోదెలో పడటంతో అతనినిని ఎండిపేట గ్రామస్తులు రక్షించారు. వివరాలు ఇవి.. లంకల గన్నవరం సర్పంచ్ పసలపూడి రామకృష్ణ బుధవారం రాత్రి తాడేపల్లిగూడెం నుంచి బయలుదేరి వస్తుండగా బెల్లంపూడిలో ఎండిపేట వద్ద ఆయనకు ఫిట్స్ వచ్చాయి. దీంతో అదుపుతప్పి పంట బోదెలో ఆయన బైక్‌తో సహా పడిపోయారు. ఈ సమయంలో ఎండి పేటకు చెందిన దిగుమర్తి శ్రీను, దిగుమర్తి నాగరాజు, దిగుమర్తి నెల బాలుడు, ఆకుమర్తి రాములు పంట బోదెలో మునిగిపోతున్న రామకృష్ణ ను సురక్షితంగా బయటికి తీశారు. అనంతరం వారి కుటుంబ సభ్యులకు సమాచారం అందజేశారు. ముందుగా పి.గన్నవరం కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌లో రామకృష్ణకు ప్రథమ చికిత్స చేయించారు. అనంతరం ఆయనను మెరుగైన వైద్యం కోసం కుటుంబ సభ్యులు రాజమహేంద్రవరం సన్ రైజ్ ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం ఆయన ఆరోగ్యం నిలకడగా ఉంది. సకాలంలో ఎండిపేట వాసులు రక్షించడంతో ఆయనకు ప్రాణాపాయం తప్పింది. రామకృష్ణ కుటుంబ సభ్యులు వారికి కృతజ్ఞతలు తెలిపారు.

500 మామిడి మొక్కల పంపిణీ

ప్రజాశక్తి - యానాం

పుదుచ్చేరి పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ ఆధ్వర్యంలో ఖరీదైన 500 మామిడి మొక్కలను గిరియంపేట ప్రజలకు గురువారం పంపిణీ చేశారు. ప్రాంతీయ పరిపాలనాదికారి ఆర్.మునిస్వామి, పొల్యూషన్ కంట్రోల్ ఆఫీసర్ ఇళంగోవన్ చేతుల మీదుగా వారికి అందజేశారు. కొన్ని మొక్కలను ఆయా ప్రాంతాల్లో నాటారు.

ఎలుకల నిర్మూలనపై అవగాహన

ప్రజాశక్తి - యంత్రాంగం

జిల్లాలో పలుచోట్లపై ఎలుకల నిర్మూలనపై అవగాహనా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులు పాల్గొన్న రైతులకు పలు సూచనలు చేశారు.

రామచంద్రపురం: మండలం వెల్ల గ్రామంలో గురువారం సామూహిక ఎలుకలు నిర్మూలన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డిడిఎ వెంకటేశ్వరరావు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా రైతులకు ఎలుకలు జీవిత చక్రం గురించి వరి పంటకు కలిగించే నష్టం, ఎలుకల నిర్మూలనపై చేపట్టవలసిన యాజమాన్య పద్ధతులను వివరించారు. సామూహిక నిర్మూలనపై రైతుల చేత ర్యాలీ ఏర్పాటు చేశారు. రైతులకు ఎర తయారు చెయ్యు విధానాన్ని ప్రత్యక్ష ప్రదర్శన చేసి చూపించారు. ఎలుకలమందు నూకలు కలిపిన మిశ్రమం 10 గ్రాముల చొప్పున చిరు పొట్లాలు మాదిరిగా చేసి వరి పొలాల్లో ఉన్న సజీవ బొరియాలలో పెట్టారు. తదనంతరం రైతులకు ఎలుకలమందు నూకలు కలిపిన మిశ్రమం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆత్మ పీడీ వై.జ్యోతిర్మయి , డాట్ సైంటిస్ట్ నందకిషోర్, ఎడిఎ రంగారావు పాల్గొన్నారు. కె.గంగవరం మండలంలోని మండల వ్యవసాయ అధికారి బలుసు రవి ఆధ్వర్యంలో ఎలుకల మందు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. అల్లూరు దొరబాబు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. గ్రామ వ్యవసాయ సహాయకులు రైతులు మండలం లో ఉన్న అన్ని రైతు సేవా కేంద్రాల్లో ఎలుకలు మందు నూకలు కలిపిన మిశ్రమం పంపిణీ చేయడం జరిగింది అని తెలియజేశారు. **ఆలమూరు:** వరి సాగులో రైతులందరూ సామూహిక ఎలుకల నివారణతో అధిక దిగుబడులు సాధించవచ్చునని డిడిఎ (ఆర్ఎస్‌కె) డి.వెంకటేశ్వర్లు అన్నారు. మండలంలోని మోదుకూరు రైతు సేవ కేంద్రం వద్ద సామూహిక ఎలుకల నిర్మూలన కార్యక్రమం గురువారం వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎలుకల నిర్మూలన అనేది గ్రామంలోని రైతులందరూ కలిసి నిర్వహించాల్సిన కార్యక్రమం అన్నారు. అప్పుడు మాత్రమే ఎక్కువ మొత్తంలో ఎలుకలను నివారించవచ్చని తెలియజేశారు. ఒక ఎలుక ఏడాదిలో 10 కిలోల ఆహార ధాన్యాన్ని తినడమే కాకుండా, దాదాపుగా 100 కిలోల ధాన్యాన్ని కలుషితం చేసి పాడు చేస్తాయని అన్నారు. అలాగే డిఎఎటిటిసి సెంటర్ శాస్త్రవేత్త నందకిషోర్ మాట్లాడుతూ ప్రతీ రోజు ఎలుక యొక్క పళ్ళు 0.3ఎంఎం నుంచి 0.4 ఎంఎం వరకు పెరుగుతూ ఉంటాయన్నారు. అందుచేత ఎదురుగా కనిపించిన ప్రతీ వస్తువును కొరికి దంతాలను అరగదీయుటకు ప్రయత్నిస్తుందని తెలిపారు. తప్పకుండా రైతులంతా ప్రభుత్వం ఇచ్చేటువంటి ఎలుకల మందుతో పాటు సేద్య సంబంధిత పద్ధతులు, యాంత్రిక పద్ధతుల ననుసరించి ఎలుకలను నిర్మూలించాలన్నారు. జిల్లా వ్యవసాయ అధికారి వి.బోసుబాబు మాట్లాడుతూ చేతులకు తొడుగులు వేసుకొని నూకలు 96 శాతం, నూనె 2శాతం బ్రోమోడయోలిన్ మందు 2 శాతం సమపాళ్లలో కలిపి, చిన్న పొట్లాలుగా కట్టి ముందుగా గుర్తించి ఉంచుకున్నటువంటి ఎలుక బొరియాలలో పొట్లాలను పెట్టాలన్నారు. దీంతో రెండు, మూడు రోజుల వ్యవధిలో ఎలుక చనిపోతుందని ఆయన అన్నారు. అనంతరం రైతులకు ఎలుకల మందు పంపిణీ చేశారు. అలాగే మండల పరిధి 18 గ్రామాల్లో ఆయా ఆర్‌బికెల వద్ద రైతులకు ఎలుకల మందు ఏకకాలంలో పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆత్మ పీడీ వై.జ్యోతిర్మయి, సహాయ వ్యవసాయ సంచాలకులు కాకి నాగేశ్వరరావు, ఎఒ డిఆర్‌సి కోనసీమ మనోహర్, మండల వ్యవసాయ అధికారి సోమిరెడ్డి లక్ష్మీ లావణ్య, వి.ఎ.ఎ లు, అధిక సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.

ఉపాధి వేతనాలను సకాలంలో అందించాలి

ప్రజాశక్తి - గండేపల్లి

ఉపాధి హామీ పథకంలో కూలీలకు కొలతల ప్రకారం పని చేసి రూ.300 వేతనం సకాలంలో అందేలా చర్యలు తీసుకోవాలని ఎంపిడిఒ నాతి బుజ్జి అన్నారు. గురువారం మండలంలోని మురారి గ్రామంలో చేపట్టిన ఉపాధి పథకం పనులను ఆమె పరిశీలించారు. చెరువు పనికి వచ్చిన వేతనదారులు మస్తర్లు, మురారి గ్రామంలో సాలిడ్ వేస్ట్ మేనేజ్‌మెంట్ షెడ్‌ను పరిశీలిం చారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వేసవి కాలం రానున్న నేపథ్యంలో కూలీలకు అవసరమైన పనిని కల్పించేందుకు ప్రత్యేక దృష్టి సారించాలని అన్నారు. ఈ కార్యక్రమం లో పంచాయతీ కార్యదర్శి శిరీష, ఇసి రమేష్, శ్రీనుబాబు, ఫీల్డ్ అసిస్టెంట్ పాల్గొన్నారు.

భద్రతకే తొలి ప్రాధాన్యత

ప్రజాశక్తి - కాకినాడ

ప్రయాణికుల భద్రతకే ఆర్‌టిసి తొలి ప్రాధాన్యత ఇస్తుందని జిల్లా ప్రజా రవాణా అధికారి ఎం. శ్రీనివాసరావు అన్నారు. రోడ్డు భద్రతా మాసోత్సవాల్లో భాగంగా గురువారం డిపోలో ఫ్యామిలీ కౌన్సిలింగ్‌పై అవగాహనా కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆయన డ్రైవర్లు బస్సులు నడిపే క్రమంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ప్రమాదాలను అరికట్టడానికి కావలసిన నైపుణ్యాలను వివరించారు. ఈ కార్యక్రమంలో ఆర్‌టిఒ శివారెడ్డి, మెడికల్ ఆఫీసర్ పద్మావతి పాల్గొన్నారు.

CHANGE OF NAME

My old name is **DOKUBURRA SUBRAHMANYAM**, Son of DOKUBURRA MERY and DOKUBURRA RAJU. My parents died. After Adoption my changed name is SUBRAHMANYAM HUGHES, Son of CAROLYN DELIGHT WILLIAMSON and MICHAEL RANDOLPH HUGHES. Since today on wards myself with my parents are called as SUBRAHMANYAM HUGHES, Son of CAROLYN DELIGHT WILLAMSON and MICHAEL RANDOLPH HUGHES.

SUBRAHMANYAM HUGHES
D.No. 7-95/A, SC Peta
Pedapudi Village & Mandal
Kakinda Dist., Call: 98664 48709

CHANGE OF NAME

ADHILAKSHMI RAO S (Existing Name of spouse as per Service Records) spouse of **SAMSANI VENKATANARAYANA RAO** (Name of Husband)Resident of Door No. 1-154, New mandala office Road Malikipuram Village, Malikipuram Mandal, Dr.B.R. Ambedkar Konaseema Dist.pincode 533253 (address) Have Changed My Name from ADHILAKSHMI RAO S (Existing Name of spouse as per Service Records) to SAMSANI ADHILAKSHMI (proposed /adopted NewName)vide affadavit dated 27-01-2025 (Date of the Affidavit in(DDMMYYYY format) at Amalapuram (place).

శెటిల్మెంట్ దస్తావేజు పడిపోయినది

కాకినాడ జిల్లా, గొల్లప్రోలు మండలం, గొల్లప్రోలు నగర పంచాయతీ నందిరాయి వీధి, డోర్ నెం. 5-3-17 కాపురస్తులు **ఠాకూర్ శ్యామ్ సింగ్ గారి భార్య ఠాకూర్ నాగ పావని బాయి,** యావన్మందికి తెలియజేయునది ఏమనగా,

నా ఆస్తికి సంబంధించి ది. 15-2-2020 సం॥ తేదీన క్షత్రి ఈశ్వర్ సింగ్ గారి వద్ద నుండి కొనుగోలు చేసిన **శెటిల్మెంట్ దస్తావేజు నెం. 1126/2020** (SRO, పిఠాపురం) దస్తావేజు గొల్లప్రోలు తాలూకు **ఖాతా నెం. 1289, సర్వే నెం. 606/2, చ॥గ॥ 1210** సంబంధించిన ఒరిజినల్ దస్తావేజు ది. 03-1-2025వ తేదీన మా ఇంటి వద్ద నుండి గొల్లప్రోలు తహశీల్దార్ కార్యాలయం ఎదురుగా ఉన్న జిరాక్స్ షాపునకు వెళ్తుండగా మార్గ మధ్యలో పడిపోయినది. కావున ఎవరికైనా ఈ దస్తావేజు దొరికిన ఎడల ఈక్రింది అడ్రస్‌కు తెలియజేయగలరు.

అడ్రస్: ఠాకూర్ నాగ పావని బాయి
W/o. శ్యామ్ సింగ్, డోర్ నెం.5-3-17
నందిరాయి వీధి, గొల్లప్రోలు, పిన్: 533445,
కాకినాడ జిల్లా, ఆంధ్రప్రదేశ్, సెల్: 8008710355

మహారాజశ్రీ పిఠాపురం 12వ అదనపు జిల్లా జడ్జి కమ్ మోటార్ యాక్సిడెంట్ క్లెయిమ్స్ ట్రిబ్యునల్ వారి కోర్టులో

M.V.O.P. 45/2023

బిట్వీన్:
కొయ్య వెంకటేశ్వరరావు & అనదర్ ...పిటీషనర్స్
అండ్
గెద్దం కళ్యాణ్ & 2 అదర్స్ ...రెస్పాండెంట్స్

నోటీసు

To,
రెస్పాండెంట్ నెం. 2:
పెరుమళ్ళ కోవెల జోగేంద్ర
S/o. భూషణం, హిందు, but మేజర్,
నివాసం: డోర్ నెం. 73-12, 4వ వీధి,
నారాయణపురం, రాజమండ్రి అర్బన్,
తూర్పుగోదావరి జిల్లా.

పై నెంబరు కేసులో వాది నష్టపరిహారం కోరి మీపై కేసువేసియున్నారు. సదరు పై పిటీషన్‌లో శ్రీ కోర్టువారు పంపిన నోటీసులు మీరు అందు కొనని కారణంగా మీకు ఈ పేపరు ప్రకటన ద్వారా మీ యొక్క హాజరు కొరకు **తేది. 11-02-2025**న వాయిదా అయివున్నది. ఆదినమున మీరు ఉ॥ గం॥ 10.30ని॥లకు స్వయంగా గానీ, వకీలు గారి ద్వారాగానీ పై తెలిపిన కోర్టులో హాజరై మీ ఆక్షేపణలు తెలియపర్చవలెను. లేనియెడల పై పిటీషన్‌లో మీకు ఎటువంటి ఆక్షేపణలు లేవని భావించి శ్రీకోర్టువారు మీ పరోక్షమందు తీర్మానించెదరని ఇందుమూలంగా మీకు తెలియజేయడమైనది.

B. RAMA GOPALA RAJU &
Ch. GEETHA, Advocates
Visakhapatnam. **Cell: 62812 28520**

In the Court of the IInd Additional District & Sessions Judge (MACT) Amalapuram, East Godavari District

M.V.O.P. No. 30/2019

Between:
Pesangi Srinu and Others
(3 and 4 Petitioners are being minors represented by their Father and natural guardian Pesangi Srinu P1) ***...Petitioner***
AND
Undru Narasimha Murthy and Others ***...Respondents***

Notice to Respondent:

R-1: Undru Narasimha Murthy, S/o. Saheb, age 40 years, Thimmarajapuram, Tallarevu Mandal, E.G.Dt., Pin: 533461. (Driver of Tractor cum Trailer bearing Regd. No. AP 05 BV 0693 & AP 05 TA 7251)

In the above M.V.O.P. No. 30/2019 the 1st Respondent hearing date stand posted **to 14-02-2025 at 10.30 A.M.** before the 2nd Additional District and Sessions Judge, Amalapuram, E.G.Dt., Hence take notice that if you fail to appear before the said court on that day, the matter will be decided ex party in your absence.

Hearing date: 14-02-2025

N.RAJASEKHAR, Advocate
Amalapuram Amalapuram, E.G.Dt., AP
Dt: 03-02-2025 Cell: 9849193665

మహారాజశ్రీ భీమవరం సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్) భీమవరం వారి కోర్టులో

I.P. No. 17/2023

తాడేపల్లి మోజేష్ ...పిటీషనర్
కర్రి మంగా మరియు 8 Others ...రెస్పాండెంట్స్

2వ రెస్పాండెంటు:
వెంపల విజయకుమార్, తండ్రి: పాపారావు, డోరు నెం: 2-32/1, రామానగర్ కాలనీ, వెంకటాపురం పంచాయితీ, ఏలూరు, ఏలూరు జిల్లా.

4వ రెస్పాండెంటు:
కోనాల లక్ష్మరెడ్డి, తండ్రి: తెలియదు, C/o కోనాల శ్రవంతి, పెనుగొండ, పెనుగొండ జిల్లా, ప॥గో॥జిల్లా.

5వ రెస్పాండెంటు:
కొడవాటి దుర్గారావు అనే మండెల తండ్రి: తెలియదు, C/o శ్రీనివాస్, డోరు నెం: 6-194, కొమరగిరిపట్నం, అల్లవరం మండలం, తూ॥గో॥జిల్లా.

6వ రెస్పాండెంటు:
తాండ్ర విజయకుమార్ తండ్రి: తెలియదు, డోర్ నెం: 7-90, వర్షకొండ, ఇబ్రహీంపట్నం, తెలంగాణ రాష్ట్రం.

7వ రెస్పాండెంటు:
పండ్రంకి రాజు, తండ్రి: తెలియదు, ఆశ్రం హాస్పటల్ దగ్గర, పాలగూడెం, ఏలూరు, ఏలూరు జిల్లా.

8వ రెస్పాండెంటు:
యమ్ దుర్గాప్రసాద్, తండ్రి: వెంకట్రావు, పి. గన్నవరం, ఏలూరు జిల్లా.

పై నెంబరు I.P గ్రంధములో 2వ, 4 నుండి 8 రెస్పాండెంట్లు అనేక పర్యాయములు శ్రీ కోర్టు వారి ద్వారా నోటీసులు పంపించినప్పటికి అందుకొనక కాలయాపన చేయుచున్నందున శ్రీ కోర్టు వారి ఉత్తర్వులు ప్రకారము పై 2.4 to 8 రెస్పాండెంట్లుకు **ది. 12-02-2025 తేది ఉదయం 10:30 ని॥లకు** మీరు స్వయంగా గాని, మీ ప్లీడరు గారి ద్వారా గాని పై కోర్టు వారి ఎదుట హాజరై తమ ఆక్షేపణలు తెలియ పర్చుకొనవలసింది. అట్లు కాని ఎడల శ్రీ కోర్టు వారు మీ పరోక్షమందు తీర్మానించబడునని ఈ ప్రకటన ద్వారా తెలియపర్చడమైనది.

// By orders //
కూనపరాజు గోపాలకృష్ణరాజు
భీమవరం పిటీషనరు తరపు అడ్వకేట్
ది. 6-02-2025 శ్రీరామపురం, భీమవరం-2
సెల్: 98484 04029

మహారాజశ్రీ 4వ అడిషినల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు, రాజమహేంద్రవరం

O.S. No. 109/2024

Between:
Dasari Phanindra, S/o. Malleswa Rao, Hindu, aged 34 years, resident of D.No. 3-140, Satellite City, Rajamahendravaram ***...Plaintiff***
AND
Jakkula Lalithamba, W/o. Jakkula Srinivas, Hindu, aged 65 years, resident of D.No. 35-2-4, Kanchumarthi Street, Near Pen Corner, Main Road, Rajamahendravaram. ***...Defendant***

పై నెంబరు దావాలో ప్రతివాది అయిన మీకు కోర్టు ద్వారా ఎన్నిసార్లు సమన్లు/ నోటీసులు పంపినా మీరు వాటిని తీసుకోకుండా ఉద్దేశ్యపూర్వకంగా త్రిప్పి వేయుచున్నారు. కావున **ది. 28-2-2025 సం॥రం తేదీ ఉదయం 10.30 ని॥లకు** మీరు స్వయంగా గాని, లేదా ప్లీడరు ద్వారా గాని పై కోర్టు వారి ఎదుట హాజరు అయ్యి సదరు పై దావాలో మీ ఆక్షేపణలను తెలుపుకొనవలెను. లేనియెడల సదరు దావాను మీకు పరోక్షముగా శ్రీ కోర్టు వారు తీర్మానించెదరు.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
రాజమండ్రి **యిన్నమూరి బాలసుబ్రహ్మణ్యం**
06-2-2025 అడ్వకేట్, రాజమండ్రి

మహారాజశ్రీ అనపర్తి సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) వారి కోర్టులో

E.A. No. 109/2020
E.P. Sr. No. 1265/2020 in
O.S. No. 471/2001

Between:
జంప అప్పారావు (died) & 5 Others
డోర్ నెంబర్: 1-33, బిక్కవోలు గ్రామం, బిక్కవోలు మండలం, తూర్పుగోదావరి జిల్లా, పిన్ కోడ్: 533343 **-పిటీషనర్లు**
మరియు
అంగర వెంకటేశ్వరరావు (died) & 17 Others

16వ ప్రతివాది: అంగర శ్రీనివాస గౌడ్, S/o. వెంకటేశ్వరరావు (లేటు) డోర్ నెంబర్: 3-78, బిక్కవోలు గ్రామం, బిక్కవోలు మండలం, తూర్పుగోదావరి జిల్లా, పిన్: 533343.

18వ ప్రతివాది: చిట్టికవి జగదీశ్వరి, D/o. వెంకటేశ్వరరావు (లేటు) డోర్ నెంబర్: 3-78, బిక్కవోలు గ్రామం, బిక్కవోలు మండలం, తూర్పుగోదావరి జిల్లా, పిన్: 533343.
-రెస్పాండెంట్లు

పై నెంబరు దావా గ్రంథమునకుగాను 16వ మరియు 18వ ప్రతివాది హాజరు నిమిత్తము మీకు ఎన్నిసార్లు కోర్టు సమన్లు/ నోటీసులు పంపినను మీరు ఉద్దేశం పూర్వకముగా సదరు కోర్టు సమన్లు/ నోటీసులను త్రిప్పి వేయుచున్నారు. కావున **ది. 18-3-2025వ తేదీన ఉదయం 10.30 ని॥లకు** మీరు స్వయముగా గాని లేదా మీ తరపు అడ్వకేటు గారి ద్వారా గాని శ్రీ పైన తెలిపిన కోర్టు వారి ఎదుట హాజరు అయ్యి సదరు దావా / పిటీషన్‌లో మీ ఆక్షేపణలు తెలుపుకోవలెను. లేని ఎడల సదరు దావాను మీకు పరోక్షంగా శ్రీ కోర్టు వారు తీర్మానించెదరు.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ననుసరించి మీకు ఈ ప్రకటన ద్వారా తెలియజేయడమైనది)

టి.వి.వి.రమణమూర్తి
అడ్వకేట్, దుప్పలపూడి
సెల్: 9652736367 (4)

మహారాజశ్రీ అనపర్తి సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) వారి కోర్టులో

E.A. No. 110/2020
E.P. Sr. No. 1265/2020 in
O.S. No. 471/2001

Between:
జంప అప్పారావు (died) & 5 Others
డోర్ నెంబర్: 1-33, బిక్కవోలు గ్రామం, బిక్కవోలు మండలం, తూర్పుగోదావరి జిల్లా, పిన్ కోడ్: 533343 **-పిటీషనర్లు**
మరియు
అంగర వెంకటేశ్వరరావు (died) & 17 Others

16వ ప్రతివాది: అంగర శ్రీనివాస గౌడ్, S/o. వెంకటేశ్వరరావు (లేటు) డోర్ నెంబర్: 3-78, బిక్కవోలు గ్రామం, బిక్కవోలు మండలం, తూర్పుగోదావరి జిల్లా, పిన్: 533343.

18వ ప్రతివాది: చిట్టికవి జగదీశ్వరి, D/o. వెంకటేశ్వరరావు (లేటు) డోర్ నెంబర్: 3-78, బిక్కవోలు గ్రామం, బిక్కవోలు మండలం, తూర్పుగోదావరి జిల్లా, పిన్: 533343.
-రెస్పాండెంట్లు

పై నెంబరు దావా గ్రంథమునకుగాను 16వ మరియు 18వ ప్రతివాది హాజరు నిమిత్తము మీకు ఎన్నిసార్లు కోర్టు సమన్లు/ నోటీసులు పంపినను మీరు ఉద్దేశం పూర్వకముగా సదరు కోర్టు సమన్లు/ నోటీసులను త్రిప్పి వేయుచున్నారు. కావున **ది. 18-3-2025వ తేదీన ఉదయం 10.30 ని॥లకు** మీరు స్వయముగా గాని లేదా మీ తరపు అడ్వకేటు గారి ద్వారా గాని శ్రీ పైన తెలిపిన కోర్టు వారి ఎదుట హాజరు అయ్యి సదరు దావా / పిటీషన్‌లో మీ ఆక్షేపణలు తెలుపుకోవలెను. లేని ఎడల సదరు దావాను మీకు పరోక్షంగా శ్రీ కోర్టు వారు తీర్మానించెదరు.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ననుసరించి మీకు ఈ ప్రకటన ద్వారా తెలియజేయడమైనది)

టి.వి.వి.రమణమూర్తి
అడ్వకేట్, దుప్పలపూడి
సెల్: 9652736367 (4)